న్యూయార్కు దూది : మే 22.08 / 22.08 జూలై 21.78 / 21.79 అక్టోబరు 21.24 / 21.24 డిసెంబరు 21.14 / 21.14 జనవరి 21.08 / 21.08 మార్చి 21.02 / 21.02 మే 20.92 20.92 జూలై 20-67/20-72.

అక్టోబరు	—	—
మిడ్లింగ్ హాజరు		22.43
జూలై	(గరిష్టధర)	21.83
	(కనిష్టధర)	21.76

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.80
నిన్న ..	21.81
నేటి ముగింపు వెం	21.78
నిన్న ..	21.81

మన పోషణసమస్య

అన్నివయస్సులలోనూ మనుష్యుల ఆరోగ్యమునకు అవశ్యకమైన ఆహారపదార్థములలో "ఏ" విటమిన్ చాల ముఖ్యమైనది. అది పెరుగుటకు, వృద్ధికి మరియు మామూలు ఆరోగ్యమును నిలకెట్టుటకుకూడ అవశ్యకమైనది.

కాల్షియం, భాస్వరపులవణములు ఎముకలలో క్రమముగా వినియోగబడుటకుగాను "డి" విటమిన్ సహాయపడును. ఆలవణముపాలు సవ్యముగా పనిచేయుటకుగాను చాలినంత "డి" విటమిన్ రక్తములో నుండుట అవశ్యకము. అది ఎముకలలో కాల్షియం, భాస్వరముల సప్లయిలను క్రమపరచి పిల్లలకు కిటుబ్బు వ్యాధి రాకుండగను, తదనంతరము యౌవనములో ఓస్టియోమలేషియా, యౌవనకులు మెత్తనగుట లేక యౌవనకులు అతుసుకొనుట మొదలగు యేలోపములను రానీయకుండగను చేయును.

కాబట్టి ప్రస్తుతము తీవ్రరూపముదాల్చిన ఆహారసమస్య "అడమిన్" లోపలికి సేవించుటవల్ల పరిష్కారమగును. అది కాల్సిఫరాల్ చేర్చబడిన పరిశుద్ధమైన పార్కు లివర్ ఆయిల్. "ఏ", "డి" విటమినులు చాలా ఎక్కువగా కలిగియుండినపదార్థము. ఒకగ్రాము "అడమిన్"లో "ఏ" విటమిన్ 12,000 యింటర్ నేషనల్ యూనిట్లున్ను, "డి" విటమిన్ 1,000 యూనిట్లున్ను చేరియున్నవి.

"అడమిన్" సేవించుటవలన "ఏ", "డి" విటమిన్ల లోపములవల్ల కలిగేదోషములను నిర్మూలముచేయవచ్చును. అది బలమును, ధాతుపుష్టిని గూర్చును; దృష్టిని వృద్ధిపరచును. ఇంకను వ్యాధులను తట్టుకొనుశక్తిని హెచ్చుచేయును.

మోతాదు:—ల్ మొదలు 10 చుక్కలు పిల్లలకు, 10 చుక్కలు గర్భిణీస్త్రీలకు, బాలెంతలకు, పెద్దవారికి. దానిలో పాలుగాని, నారింజరసముగాని కలుపుకొనవచ్చును.

"అడమిన్" మద్రాసు యిండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు, గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్‌యందు తయారుచేయబడినది.

ఏజంట్లు:

ప్యారీ అండ్ కో., లిమిటెడ్, మదరాసు.

యంత్రముచేర అంపుడు వుగా చేయబడినది.

నిరుపాయముగా వుండుటకై స్టెరిలైజు చేయబడినది.

కోసుకునిగాని, కాలిగాని పై చర్మము వుండు పడినప్పుడల్లా రక్తగతవిషదోష మవటానికి అవకాశమున్నది. అటువంటి సమయమందు స్టెరిలైజు చేసిన కాటన్ వూలు పలుచని యాంటీసెప్టిక్ లోషనులోముంచి కడగవలెను. కాటన్ వూలుతో కట్టు కట్టుటవలన వుండు త్వరగా మానగలదు. చర్మము చీలిపోనప్పుడు గాయాలు, దెబ్బలుకలు మొదలైన వాటికి కూడా ఈ కట్టువలన ప్రయోజనముండగలదు.

గాయంమీద ఖటాన్ కాటన్ వూలు వుపయోగించి నందు వలన అపాయము కలగదు. చుడువులకు, కట్లకు అది పరిశుభ్రమైనదీ, మృదువైనదీ అగుట వలన ఆదర్శప్రాయ మైనదిగా వుండగలదు.

SUN BRAND MADE IN INDIA
ఖటాన్
ఎబ్జార్బెంటు కాటన్ వూలు.
సూర్యుడు మార్కు
సింహము మార్కు
నర్సరీ నియామకములు.
దారదేశమునందు అంతటను. అనుభవమున్న నర్సులు ఖటాన్ వూలునే కోరతారు
ది ఖటాన్ మెర్సరైజ్డ్ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్, బైకుల్లా, బొంబాయి.



ఈ రుతువుకు శ్రేష్ఠమైనసబ్బు. రవి ట్రాన్సపరెంటు గ్లిసరిన్ సబ్బుతో స్నానము చేసినయెడల, శరీరము అందముగానుండును. రవి టాయిలెట్సువారిచే తయారుచేయబడినది.

సోల్ యేజంట్లు:—

ది న్యూస్టార్ అండ్ కంపెని,
73, నారాయణ ముదలి వీధి, జి. టి. మదరాసు.



టీ? కాఫీ? రసము?

ఈ రోజుల్లో సిపాయి ఎక్కడినుంచి యెప్పుడు కదలినా, వెంటనే వుపయోగానికి అతడు తనవెంట ఒక యెనామిల్ పాత్రను తీసుకొని వెళ్లుతుంటాడు.

ఈ పాత్రలు, తదితర అన్నిరకాల యెనామిల్ పాత్రలు, మేము భారీగా తయారుచేస్తున్నాము. ప్రస్తుతము సాయుధసైన్యంకొరకు తయారుచేస్తున్నాము.

మావద్ద నున్న వివిధరకముల సామానుల పూర్తి జాబితాకు, బాంబాయి, ఫోర్టు, నవసారి ఛేంబర్సులోని యిండియా మెటల్ సేల్సు లిమిటెడ్ వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

K

కమాని మెటల్ ఇండస్ట్రీస్

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే - టెండరు

ఈ రైల్వే తాలూకు బ్రాడ్‌గేజి స్టిప్పుమీద దిగువ తెలిపిన సబ్ డివిజనులకు మెయింటెనెన్సు కాంట్రాక్టు పనులకు గాను, చీఫ్ యింజనీరు గారు సీలువేసిన టెండర్లను కోరుచున్నారు.

సబ్ డివిజను.	ఎక్కడినుండి.	ఎక్కడివరకు.
1. ఆర్కోణము	నార్తు వెస్టులైన్ మైలు 44/11-12.	యెర్రగుంట్ల (చేరి).
2. సత్తి	యర్రగుంట్ల (మినహా).	రాయచూరు (మినహా).

2. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. ఒక్కొక సబ్ డివిజనుకు రు 10/-ల వంతున చెల్లించి, పదరు ఫారములు మద్రాసు, పార్కుటౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీర్ గారివద్ద నుండి తెప్పించుకొనవచ్చును. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. టెండర్లు చీఫ్ యింజనీరుగారి ఆఫీసుకు 17-4-1945 మంగళవారము మ॥ 12 గంటలకు దాటకుండా చేరునట్లు పంపుకొనవలెను. ప్రతి టెండరుతోను రు 500/-లు డిపాజిట్టు చెల్లింపవలెను.



టీవేళ—పంచనదులు ప్రవహించు ప్రదేశములో

నేసనికాలపు సాయంకాలము, ఎండవేడిమియొక్క తాపమును ఉపశమించుటకు పంజాబీయులు ఏ తోటకో పోయి కొంచెము విశ్రమింతురు. సూర్యాస్తమ సమయములో చలిచే జబ్బుచేయకుండుటకుగాను వేడి తేనీటిని త్రాగుదురు.

పాలు, పంచదారను కలిపిన తేనీటిని ఒక సుందరమైన లోటాలో పోసియిత్తురు. ఆజానుబాహులు, ఉదారహృదయులు అయిన వీరు ఒక కప్పును చాల చిన్నదిగా భావింతురు. ఇచ్చట ఇత్తడి పాత్రలు, గ్లాసులు ఉపయోగించుట అదొక సరదా.

పంజాబీ స్త్రీ పురుషుల శృంగారమైన యుడుపులు, వారి తోటల ప్రభావము ఈ పంచనదులు ప్రవహించు ప్రదేశములో సంచరించిన వారెవ్వరూ ఎంతకాలమైనను మరువజాలరు.

ఇచ్చట భారతదేశములో ఇతరప్రదేశములందువలె బ్రూక్ బాండ్ టి యొక్క ఆవశ్యకత ఎక్కువగా నున్నది.

బ్రూక్ బాండ్

"రెండారులు, ఒకచిగురు."

శ్రీ మూడేటి గురవయ్య విరాళం

విద్యాశాఖాధికారి ప్రశంస

గుంటూరు మార్చి 18 : ఈ పాఠశాలకు రూ 35 వేలు దానంచేసిన మూడేటి గురువయ్యగారివలెనే ఇతర ధనాఢ్యులు కూడా విద్యాభివృద్ధికి దానధర్మాలుచేయవలెనని మద్రాస్ విద్యాశాఖాధిపతి డాక్టర్ డేగారు నిన్నసాయంత్రం ఇక్కడ హిందూ కాలేజీ హైస్కూలు ఆవరణలో మూడేటి గురువయ్యగారి పేరుగల దాన ఫలకాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు. ఈ పాఠశాలకు శ్రీ గురువయ్యగారు 35 వేల రూపాయలు దానంచేశారు. ఈ ఆవిష్కరణోత్సవానికి ప్రముఖ వర్తకులు, పౌరులు వచ్చారు. ప్రార్థనానంతరం హైస్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఏకా లక్ష్మీనరసింహంగారు స్కూలు చరిత్ర వివరించారు. ఈ పాఠశాలపెట్టి 50 ఏళ్లు జాటింది. శాశ్వతంగా రకగ్గిపడకపోందవలెనని భవన నిర్మాణానికి పూనుకున్నారు. శ్రీ గురవయ్యగారు ఇంకా దానమిస్తానన్నారు. దాతకును, దానఫలక ఆవిష్కర్తకును శ్రీ సుదర్శనంగారు ధన్యవాదాలు చెప్పారు

డాక్టర్ డేగారు తమ్ము పిలిచినందుకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ గురవయ్యగారిని మెచ్చుకున్నారు. జ్ఞానం శాంతిదాయకం, జ్ఞానాభివృద్ధికి ప్రజలు ప్రయత్నించటం ముదావహమన్నారు. ప్రభుత్వంవారు కొన్ని జిల్లాలలో నిర్బంధంగా ప్రాథమిక విద్యాభ్యాసం చేయిస్తారు, ప్రజలు సాయపడాలని కోరుతూ దాన ఫలకాన్ని ఆవిష్కరించారు. తేనీటి విందు జరిగినతర్వాత శ్రీ సుదర్శనంగారు అభినందనాలు చెప్పారు.

ఎడ్లబండ్లపై పన్ను తగదు

మరణసుంకాలు రైతులకు నష్టం

గుంటూరు, మార్చి 17: గుంటూరుజిల్లా వ్యవసాయసంఘ కార్యవర్గ సమావేశం ఈ 16 న శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగింది.

ప్రావిన్షియల్ ట్రాన్సుపోర్టు సబ్ కమిటీవారు ఎడ్లబండ్లపై పన్నువిధించాలని తీర్మానించడం అన్యాయం అనీ, అతీర్మానాన్ని ఉపసంహరించుకోవాలనీ తీర్మానించారు. మరణ సుంకాలు విధించే చట్టం హిందూదేశ వ్యవసాయదారులకు మిక్కిలి కష్టాన్నీ నష్టాన్నీ కల్గించేదిగాన అట్టిచట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తేకూడదని స్పష్టపరచారు.

రాష్ట్ర రైతుసంఘం

బెజవాడ, మార్చి 16 : ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి కడియాల గోపాలరావుగారు అధ్యక్షుడుగను, తరిమెల నాగిరెడ్డిగారు ఉపాధ్యక్షుడుగను నందూరి ప్రసాదరావుగారు ప్రధాన కార్యదర్శిగను, వానిలాల గోపాలకృష్ణయ్య, ముక్కామల నాగభూషణంగార్లు సహాయ కార్యదర్శులుగను ఎన్నికలు జరిగినవి. 9 వ అ. భా. రైతుమహాసభకు ముజఫర్ అహ్మద్ గారిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

ఉత్తర విశాఖజిల్లా పెద్ద బొణాపురం రైతులు 14 న సమావేశమై నిష్ఠు వనజనాభంగారు అధ్యక్షుడుగను, సంజీవి సాంబయ్యగారు కార్యదర్శిగను కార్యనిర్వాహకులను ఎన్నుకున్నారు.

విద్యార్థుల వ్యవస్థ

విశాఖపట్నం. స్థానిక విద్యార్థులు, ముఖ్యంగా మిసెస్ ఏ. వి. ఎన్. కళాశాల, ఆంధ్రా మెడికల్ కాలేజీలవారు మొత్తం 500 మంది ఈ 9 న శ్రీ తెన్నేటి శంకరనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశం అయినారు. అగర్వాలాగారి విద్యార్థి ప్రణాళికనే విద్యార్థుల ఆదర్శ ప్రణాళికగా స్వీకరిస్తూ విశాఖపట్నం విద్యార్థి కాంగ్రెస్ సంస్థను స్థాపించారు. పై సంస్థకు శ్రీ బి. వీర్రాజు అధ్యక్షులుగాను, శ్రీ డి. అప్పలరాజు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

మహిళా సంఘం

ఏలూరు, మార్చి 14: శ్రీమతి శ్రీపతి శేషమ్మగారి అధ్యక్షతను ఈ 13వ స్త్రీల సభ జరిగింది. అ. భా. మహిళా సంఘ ఆంధ్రరాష్ట్రీయ శాఖకు కార్యదర్శి శ్రీ కొండా పార్వతీదేవిగారు మహిళా సంఘం ఉద్దేశాలను గూర్చి, కార్యక్రమాన్ని గూర్చి హిందూ చిత్తు చట్టాన్ని గూర్చి ఉపన్యసించారు. అఖిలభారత మహిళా సంఘం ఏలూరు శాఖకు శ్రీమతి ఈదర సుబ్బమాంబగారు అధ్యక్షురాలుగానూ, శ్రీమతి ఇంటూరి ప్రేమావతిగారు కార్యదర్శిగానూ ఎన్నిక అయిరి.

నగలచోరీ

తిరుపతి, మార్చి 18: తిరుపతి దగ్గిర పెరుమాళ్లపల్లె గ్రామంలో రెండుమూడు రోజులక్రితం నగలు దొంగిలించబడినవి. తిరుపతి సిమ్మకాయల వీధిలో ఒక కంసాలి బస్తుని ఇంట్లో సోదాచేసి పోలీసువారు ఆ నగలు స్వాధీనం చేసుకొన్నారు. నలుగురిని అరెస్టు చేశారు, విచారణ చేస్తున్నారు.

కోస్తా పౌజుల్లో ప్రముఖులు ఎడమ పక్కన తిరువాంకూరు దివాన్ రావు బహదూరు సి. పి. నాయరు ఆర్. ఐ. యన్. వి. ఆర్. రేడియోవారు సి. జె. ఆర్. జాయ్యా-బెంగుళూరు-ఉభయులు దక్షిణాదివారు ఈ మధ్య చాలా సమరంచూచారు.

జులై 15 న ఆంధ్రమహాసభా సమావేశం

కార్యసంఘ నిర్ణయాలు

గుంటూరు మార్చి 18 : ఆంధ్రమహాసభ కార్యవర్గం నేడిచట శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిగారి అధ్యక్షతన జరిగినది. 1945 జులై 15 న మహాసభ జరుప నిశ్చయించారు. మే 15 తేదీలోగా 1944 సభ్యులతో జేరి లక్షమంది సభ్యులను జేర్పవలెనని తీర్మానించారు.

ప్రజాప్రభుత్వమునకు భాషాప్రయుక్త రాష్ట్రములు అవశ్యకం కనుక సమగ్ర కమిటీవారు ఆంధ్రుల 30 సంవత్సరాల ఉద్యమానుసారం వేరే రాష్ట్రం ఏర్పాటుచేయించవలెనని కోరుతూ ఈ విషయమై మెమోరాండం తయారుచేసి సమగ్ర కమిటీకి పంపుటకు ప్రధాన కార్యదర్శికి అధికారమిచ్చారు. సత్వర ఆంధ్రరాష్ట్ర సిద్ధికి నిరంతరాందోళన జరగాలనీ, స్వరాజ్య సిద్ధివరకు రాష్ట్ర ప్రశ్న సజీవ ప్రశ్న కానక్కరలేదనే అభిప్రాయం సరికాదనీ తీర్మానించారు. అమరావతిలో కృష్ణా పుష్కరాల సందర్భంలో వైజ్ఞానిక సభలు జరుప నిర్ణయించారు.

ఆంధ్రదేశంలో కళాభివృద్ధికీ, మద్రాస్ రేడియోలో తెలుగుకీర్తనల ప్రాముఖ్యతకూ, తెలుగు విద్వాంసుల కచ్చేరీలకు కృషి చేస్తున్న శ్రీ పర్వతనేని వీరయ్యగారిని అభినందించారు.

సర్ సుల్తాన్ అహ్మద్ గారు లోగడ చెప్పినట్లు ప్రత్యేకం తెలుగురేడియో స్టేషన్ మాట అలాఉండగా ఇప్పటికు మద్రాస్ స్టేషనులో తెలుగువారికి తగ్గ ప్రోత్సాహంలేదు కనుక అవసరమైన విధ్లు కల్పించవలసిందని ఆలిండియా రేడియో డైరెక్టరును కోరారు.

నాగార్జున కొండశిల్పాలు ఇతర ఆంధ్ర ప్రాచీన వస్తు సముదాయముల రక్షణ కోసం ఆర్క్ష ప్రదర్శనాలయ విషయమై ఆంధ్రమహాజనులు శ్రద్ధ చూపవలెననికోరారు. ఈ విషయమై కృషిసల్పిన శ్రీ మారేమండ రామరావుగారిని అభినందించారు.

ఆంధ్రోద్యమము ఆంధ్ర భాషా సంస్కృతులను పరరాష్ట్రీయులకు తెలిపే నిమిత్తం ఇంగ్లీషులో పుస్తకంవ్రాసి మహాసభ ప్రకటించవలెనని తీర్మానించారు.

రాయఘడ వారి ఇబ్బందులు

రాయఘడ్ తాలూకా కొత్తపేట గ్రామకాపురములు ఈ 15 న శ్రీ బి. సదానందమూర్తి (రాష్ట్రతరాంధ్ర ప్రచారకులు) గారి అధ్యక్షతను సమావేశం అయినారు.

ఈ గ్రామంలో ఉండే 45 చేనేత మగ్గాలకు నూలుకోటా సరీగా సప్లయి కాకపోటంచేత చేనేత పారిశ్రామికులు పనులులేక ఇబ్బందిపడుచున్నారు. పీకికి 20 నుంచి 80 నంబరు వరకూ నూలు సప్లయి కావాలి. ముఖ్యంగా 20 నుంచి 30 నంబరు దాకా నూలు యెక్కువ డిమాండులో ఉంది. పైన చెప్పిన నూలుసప్లయి రాయఘడ వర్తకుల ద్వారా కాకుండా కొత్తపేట చిల్లర వర్తకులద్వారా సప్లయి చేయించాలని బరిస్సా ప్రభుత్వాధికారులను కోరుతూనూ, కొత్తపేటగ్రామం జనాభానుపట్టి నెలకు 15 టన్నులు కిరసనాయిలు సప్లయి కావలసి ఉన్నా, ప్రస్తుతము నెలకు 5 టన్నులే సప్లయి అవుతోంది, కనుక సాధ్యమైనంత త్వరలో 15 టన్నులూ సప్లయి చేయించుటకు, పరిగా పంపకం చేయించుటకు ప్రభుత్వాధికారులను కోరుతూనూ తీర్మానించారు. ఏప్రిల్ ఆఖరువారంలో రాయఘడ తాలూకా చేనేత పారిశ్రామికుల మహాసభ జరిపించటానికీ తీర్మానించారు.

కలకత్తా ఆంధ్ర సమాజం

కలకత్తా ఆంధ్ర ఎసోసియేషన్ ఎనిమిదో వార్షిక సభ శ్రీ పి. యస్. నారాయణగారి అధ్యక్షతన 11 వ తేదీ జరిగింది. ఎసోసియేషన్ భవన నిర్మాణానికీ నిధి సమితిని ఏర్పరచారు. శ్రీ పి. యస్. నారాయణగారు అధ్యక్షుడుగను చోడవరపు సూర్యప్రకాశరావుగారు గౌరవ కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

స్థాయి సంఘ ప్రాతినిధ్యం

మరాఠీ పత్రికల ఆక్షేపం

(స్వకీయ విలేఖరి)

బొంబాయి : అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయిసంఘ సభ్యులుగా అధ్యక్షుడు యస్. ఏ. బ్రెల్వీ 5 గురిని నియమించిన వార్త మహారాష్ట్ర పత్రికల వారికి ఆశ్చర్యంగా ఉంది. బ్రెల్వీగారు సంపాదకుడైన బాంబే క్రానికల్ పత్రికలోనే సంపాదకీయపుటలో సంపాదకుల సంఘ సభ్యుడు ఒకరు నాగపురంనుంచి వ్రాసిన ఉత్తరం అచ్చువడింది. అది చూచి మరీ విస్తుపోతున్నారు. స్థాయి సంఘంలో కొన్ని పత్రికలకు ప్రాతినిధ్యం లేదని ముఖ్యంగా మరాఠీ తెలుగు పత్రికలవారు చింతిస్తున్నట్లు పలు చోట్లనుంచి వచ్చిన వార్తల కితడు నొచ్చుకుంటున్నాడు. పత్రికా విలేఖరులన్నూ పత్రికా రచయితల సంఘాలన్నూ ఈలాటి వృత్తిగత ఇబ్బందులను తెలుపుకొనేందుకు వార్తాపత్రికలను వినియోగించుకుంటున్నారని ఈ లేఖరి ఆక్షేపిస్తున్నాడు. తన ప్రాముఖ్యతకు తానే ముప్తుడైపోయి ప్రాతినిధ్యం చిక్కకపోతే తప్పెవరిది? హెచ్చుమంది సభ్యులుగా ఎందుకు జేరి ప్రాబల్యం చూచుకోలేదని ప్రశ్నిస్తున్నాడు. ఈ లేఖ వ్రాసినవాడు ఎవడైనప్పటికీ బైటపడాలని ఇక్కడిమరాఠీ పత్రికలవారు అంటున్నారు. హిందూ పత్రికా సంపాదకుడు ఎలాగో స్థాయి సంఘసభ్యుడే, ఢిల్లీకి బాగా ప్రాతినిధ్యం ఉండనేఉంటికదా హిందూపత్రిక ఢిల్లీ విలేఖరిని ఎందుకు నియమించవలసివచ్చినదో ఈ లేఖకుడు తెలపాలని మరాఠీ పత్రికలవారు కోరతున్నారు. ఈ కొత్త నియామకాల్లో మరి ఒకటి రెండుకూడా పరీక్షకు నిలవవంటున్నారు. ప్రాదేశికంగాను భాషలవారీగాను ప్రాతినిధ్యంఉండవలెననే అభిప్రాయం గాఢంగా ఉన్నది.

నిర్మాణ శిక్షణ శిబిరము

శ్రీ గొల్లపూడి సీతారాము శాస్త్రిగారు వినయాశ్రమమునుండి ఇట్లు వ్రాస్తున్నారు:

ఫిబ్రవరి 18 వ తేదీనుండి ఇచ్చట పురుషులకొక శిబిరము నడుపబడుచున్నది. స్త్రీ ప్రచారకుల శిబిరము మే నెల 2 వ తేదిన తెరవబడును. (1) నిర్మాణ కార్యక్రమము (2) కాంగ్రెసు చరిత్రము (3) లోకచరిత్ర సంగ్రహము (4) సత్యాగ్రహముల చరిత్రము (5) గాంధి సూత్రములు (6) ఇతర సిద్ధాంతములకు గాంధి సిద్ధాంతములకు గల సంబంధము (7) హిందీ సంభాషణ (8) మాట్లు, బిస్కట్లుచేయుట (9) నవ్వారు నేత (10) జాతీయగీతములు (11) లెక్కాచారము (12) తోటపని (13) పశుపోషణ (14) ప్రత్తిపట్టుట, ఏకుట, వడుకుట, నేత మొదలగు ఖాది ఉత్పత్తి వివరములు (15) గృహసంబాళన మొదలగు అంశములు నేర్పబడును. రెండున్నర నెలలకాలము శిబిరము జరుగును. భోజనమునకు నెలకు ఒక్కొకరికి రు 15/ (పదిహేను రూపాయలు) అగును. ప్రతివారు ఒక్కొక రాట్నము, లాంతరు, చెంబు, లోటా, కంచము, ప్రక్క, వ్రాత పరికరములు తెచ్చుకొనవలెను, రాక, పోక, భోజనాదులకు ఎవరి ఖర్చులు, వారే భరించవలెను. ఆర్థులను కొలది మందికి ఉచిత భోజనవసతి కలిగించబడును. ప్రస్తుతము 60 మంది చేర్చుకొనబడుదురు. తెలుగు వ్రాయ, చదువనేర్చిన చాలును. ఏప్రిల్ 15 తేదీ లోపల దరఖాస్తులు పంపవలెను. చేర్చుకొనబడువారి పేర్లు ఏప్రిల్ 25 తేదీలోపల నిర్ధారణ చేయబడును.

మే ఒకటవ తేదీలోపల, అంగీకరింపబడిన దరఖాస్తుదారులు ఇచ్చటకు రావలెను.

నిడుబ్రోలు స్టేషనులో దిగి రావచ్చును. లేదా భట్టిప్రోలు స్టేషనులో దిగి రావచ్చును. కాఫీ, టీలు ఇచ్చట లభించవు.

క్రియుమూల్

మొండిదగ్గులను పడద్రుంచును

సామాన్య వైద్యములకు, బ్రాంకైటీసునకు, ఉబ్బసమునకు, కోరింతదగ్గునకు, మరి యితర దగ్గులకు ఈ మందు అద్భుతంగా పనిచేయును. ఇది ఇంగ్లీషు ఆయుర్వేద ఓషధులచే తయారుచేయబడి వెంటనే గుణమిచ్చును. మంచిరుచిగలదగుటచే చిన్న పిల్లలు ఎగబడిత్రాగెదరు. పైగా ఏమాత్రం అపాయకరమైయ్యదు. వెంటనే మీకెమిస్టువద్దనుంచి ఒకసీసా కొనండి.

ది కరమూల్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
బొంబాయి 14.
ఫోను : 61413. టెలిగ్రాములు : కరమైన్.

CREOMOL

FOR COUGHS & COLDS

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములు

ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగివేసారేవారు.

కాని యిపుడో

స్వస్తికా బ్రాండ్ బండ్ల టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన [illegible] మంది రోగులు మా అద్భుతమైన టానిక్ సకాలములో వాడి మృత్యువునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యాగ్రందులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కునారా కరూన్ అరీడు పౌ॥ 1-కి రు5/-లు. ప్యాకింగ్ పోస్టేజిసేదు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. తాజాలు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాచారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

లేబర్ దినము కాపాడుకో



కాంతి సబ్బు

19/5

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లి., బొంబాయి, 15.

నేల్సు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

వారు తమ ముఖ్యమైన సరుకులకు మద్రాసు రైలుప్యాసుకు ధరలు అప్పుడప్పుడు ప్రకటించుచుందురు.

టోకువ్యాపారస్తులు, అధికలాభములు పొందకుండ చిల్లర కొనుగోలు దారుల రక్షణకై యీధరలు ప్రకటింపబడుచున్నవి. కాని సరుకులు విరివిగా దొరకుననికాదు.

దిగువ తెలిపిన ధరలన్నియు 112 పౌనులకు నిర్ణయింపబడినవి. ఇవి ఖాయముకావు. టోకువర్తకులకు కొనుగోలుదారులకు ఇదివరకే పరాసరి సరుకులు ఇవ్వబడుచున్నవి. గాన సరుకులకు వ్రాసినను గమనింపబడవు.

చాకలి సోడా (అర్ధచంద్రమార్కు)	రు.	10	6	0
మగాడి సోడా ,,	...	8	9	0
తిక్కి సోడా ,,	...	15	8	0
నెలిగారం ...	...	41	8	0
మైలుతుత్తం (బ్లిటిక్) ...	...	45	14	0
నవాసాగరం (పౌడరు) No. I. F. W.	...	26	2	0
నవాసాగరం (ఖడ్డీలు) ...	...	45	13	0
నవాసాగరం (బిళ్లలు) ...	...	47	10	0
రోస్టెలఖారం (పౌడరు) ...	...	38	6	0
రోస్టెలఖారం (గడ్డ) ...	...	42	7	0
కాస్టిక్ సోడా (గడ్డ) (సి) ...	...	18	13	0
కాస్టిక్ సోడా (ఫ్లేక్) (సి)...	...	21	9	0
సోడియం నైట్రైట్ (సి)...	...	26	12	0
బ్లీచింగ్ పౌడరు (సి)...	...	12	12	0
లిక్విడ్ క్లోరిన్ (సి)...	...	0	9	6 పౌనుకు
హైడ్రోసల్ఫైట్ ఆఫ్ సోడా (సి)	...	104	5	0
సోడియమ్ సల్ఫైడ్ U. K.	...	19	1	0
ఎనిహైడ్రస్ అమ్మోనియా ...	...	1	7	6 పౌనుకు
బోరిక్ యాసిడ్ 1 పౌను పొట్లములు	...	81	9	0
బోరిక్ యాసిడ్ 112 పౌనుల పీపా	...	64	12	0

(సి) అను గుర్తుపెట్టిన సరుకులు గవర్నమెంటువారిచే కంట్రోలుచేయబడినవి.

బ్రదర్ టన్ వారి హైడ్రోసల్ఫైట్ ఆఫ్ సోడా, ఫార్మసల్కు యిండియాలో యింపీరియల్ కెమికల్ యిండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్‌వారు సోల్ సెల్లింగు యేజంట్లు అయి యున్నారు.

మెట్రిక్యులేట్‌లకు సైనిక యుద్యోగములు



మెట్రిక్యులేట్‌లుగాని, (లేదా దానితో సమానమగు పరీక్ష ప్యాసయినవారుగాని). లేక, సైనిక విద్యా పరీక్షను ప్యాసుకాగల 9/10 జస్టుత్‌వారుగాని ఉచితముగా ఈ వృత్తులలో శిక్షణ పొందుటకు భారత సైన్యములో చేరవచ్చును:—ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్స్—రేడియో మెకానిక్స్—వైర్‌లెస్ మెకానిక్స్. శిక్షణ కాలమందు నెల జీతము—రు. 59/4. శిక్షణ తరువాత నెలకు—రు. 63/- లు మొదలు రు. 94/14 వరకు పెరుగును. ఇవిగాక వారికి ఉచితముగా రేషనులు, బట్టలు, ఆసు, వైద్యము, చాలా రోజుల సెలవు, సివిలియనులకు లేని ఇంకా అనేక యితర సౌకర్యములు ఇవ్వబడును.

మెట్రిక్యులేట్‌లు ఇంకా వివరములకు వ్రాయుడు

తెలివి తేటలుగల యువకుడు ఈ అవకాశము పోనియ్యడు

యుద్ధానంతరం? సైన్యములో పనిచేసినందున యుద్ధానంతరము అనేక లాభములు కలుగునని మరువవలదు. * సైనిక యుద్యోగములందు పనిచేయుటవలన కలుగు శిక్షణ, అనుభవములు పౌరజీవితములో విజయవంతమగు జీవనము చేయుటకు సామర్థ్యము లభించును. * ఇప్పుడు కాలి అగు గవర్నమెంటు యుద్యోగములలో చాలా భాగము యుద్ధానంతరము తిరిగి వచ్చు సైనికులకొరకు ప్రత్యేకింపబడుచున్నవి. * సైనిక శాలలో పని చేయువారు సైన్యములనుండి పంపివేయ్యబడిన పిమ్మట గవర్నమెంటు డబ్బుతో కొన్ని వృత్తులను నేర్చుకొనుటకు విద్యనభ్యసించగలరు. * ఇప్పుడు విశ్వవిద్యాలయములలో యున్నవారు సైన్యములో చేరినయెడల, యుద్ధానంతరము తిరిగి తమ విద్యాభ్యాసమును సాగించుకొనుటకు సౌకర్యములు పొందగల హక్కును కలిగియుందురు.

* మెట్రిక్యులేషనుగాని, దానితో సమానమగు పరీక్షనుగాని ప్యాసయిన యువకులు సైనిక శాఖలోని యుద్యోగములకు దరఖాస్తులను పంపుటకు కాలయాపన చెయ్యరాదు. ఏ రిక్రూటింగు ఆఫీసునుండి అయినను మీరు పూర్తి వివరములు పొందగలరు.

AAA 1589TG

కే. ఎస్. గుప్త

స్మారకనిధి

కీ॥ శే॥ కే. ఎస్. గుప్తగారి స్మారక నిధికి అనకాపల్లిలో శ్రీ కడియాల శెట్టి చిన వీరన్న అండ్ సన్సు రు. 500, శ్రీ కోరుకొండ బుచ్చిరాజు గారు రు. 250 చొప్పున విరాళాలిచ్చుటానికి వాగ్దానంచేశారు.

* * *

సానుభూతి

అనకాపల్లిలో ఈ 12 న స్థానిక కాంగ్రెసు సమితి, వర్తక సంఘాల సహకారంతో కీ॥ శే॥ కే. ఎస్. గుప్త మరణంపట్ల సంతాప మహాసభ జరిగింది. గుళ్లపల్లి నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. గుప్తగారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

* * *

విజయనగరంలో ఈ 14 శ్రీ ఎస్. ఎల్. నరసింహంగారి అధ్యక్షతన కే. ఎస్. గుప్తగారు చనిపోయినందున వారికి సానుభూతికి గాను సభ జరిగింది. శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారు మొదలైన పెద్దలు ప్రసంగించారు.

* * *

శ్రీ కే. యస్. గుప్తగారి మృతికి సానుభూతి తెలుపుతూ ఈ సభలలో తీర్మానించారు: అనకాపల్లి షాప్ ఎంప్లాయీస్ యూనియన్. పాలకొల్లు బట్టల, నూలు వర్తక సంఘం. గుంతికల్లు అర్యవైశ్య యువజన సంఘం. ఏలూరు ఫాక్టరీ వర్కర్సు యూనియన్.

* * *

అనకాపల్లి విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశమై కే. యస్. గుప్తగారి మృతికి సానుభూతి తెలిపి అక్షరముద్రాయిల ఉరితీత రద్దుచేయగోరినారు.

కే. యస్. గుప్త స్మారకనిధి

జంపెశ్వరం, మార్చి 18: శ్రీ కే. యస్. గుప్తగారి మృతికి సానుభూతి తెలిపే నిమిత్తం డి. సి. ఆహాజగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. డబ్ల్యు. వి. ఆర్. నాయుడు, కె. వి. శాస్త్రి, శ్రీమతి పద్మావతి మున్నగువారు గుప్తగారి గుణగణాలు వివరించి చెప్పారు. సభవారు సానుభూతి తీర్మానం కాపీ గుప్తగారికుటుంబానికి పంపారు.

కలరా

గిద్దలూరు, మార్చి 18: శ్రీశైలయాత్రికులరాకతో సంక్రమించిన కలరావ్యాధి వల్ల గత వారంలో ఇక్కడ 90 మంది కలరాకు గురై 42 మంది మరణించారని తెలుస్తున్నది. ఇప్పటికి ఇక్కడ 2500 మందికి కలరా ఇంజక్షను ఇచ్చారు. కట్టణం పక్కగా ప్రవహించే నదీజలాన్ని ఎవ్వరు ఉపయోగించకుండా తగిన కట్టుదిట్టం జేశారు.

ఈ తాలూకాలో కృష్ణంశెట్టి పల్లి పలుగుంట్లపల్లి, గొల్లవరం, పాలకవీడు, సోమవారపుపేటలలో కలరాకనిపించింది. కృష్ణంశెట్టిపల్లిలో 30 మందికి కలరా కనిపించి 10 మంది మరణించినట్లూ పలుగుంట్లపల్లెలో 80 కి సోకి 20 మంది మరణించినట్లూ తెలుస్తున్నది.

కలరావలన సంతాపపుదల

ధర్మవరం, మార్చి 13: ఇచట మొన్న నేడు గాని నిన్న నేడు కలరా మరల ఒకరికి సోకినది. ఇరుచే సోమవారపు సంత ఆపివేశారు. ఉగాది ముందు ఈ సంత వైభవంగా జరిగేది. సినిమా ప్రదర్శనమునకు అనుమతి అభించలేదు. గొట్లూరు, బత్తలపల్లె, ముక్తాపురం గ్రామాలలో మొన్నటి వరకును కలరా ఉన్నది. ఫిబ్రవరి 22 న ఇచట మొదలైన కలరా 89 మందికి సోకి నిన్నటివరకు 32 మంది మరణించినారు.

కలరా

చీరాల, మార్చి 14: ఈ వారంలో ఇద్దరికి కలరాతగిలి మరణించారు.

నూజెళ్ల, మార్చి 15: 12, 13 తేదీలలో ఈ ఊరి 5 గురికి కలరాసోకినది. నిన్న కొత్తకేసులు ఏమీలేవు క్రమేపీ నిన్నతూఉంది.

పాలకొల్లు వ్యాధులు

పాలకొల్లు మ్యునిసిపల్ ఏరియాలో సుమారు 2 మాసాలనుంచీ మసూచి ప్రబలి 40 మందికి సోకి 20 మంది మరణించారు. 15 రోజులనుంచి కలరా కూడా సంక్రమించి 9 గురికి 7 గురు మరణించారు.

రాష్ట్రజనుల స్వాస్థ్యం

మార్చి 3 పర్యంత వారంలో కలరా మసూచి ప్లేగు వ్యాధులవల్ల 902 రు మరణించారు. కర్నూలు, కృష్ణా, ప. గోదావరి, అనంతపురం జిల్లాలలో కలరా ఉన్నది. ఆంధ్రజిల్లాలలోకి గుంటూరు, విశాఖపట్నం జిల్లాలలో మసూచి నీళ్ళు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో ప్లేగు నూ వ్యాపించియున్నవి.

	సోకినవారు	చావులు
కలరా	637	333
మసూచి	2493	844
ప్లేగు	60	25

బరువు ఎత్తే పోటీ

ఆంధ్రులకు బహుమతి

కలకత్తా, మార్చి 18: కలకత్తాలో బరద్వాన్ మహారాజాధిరాజు సమక్షమున జరిగిన బరువుఎత్తే పోటీలో కలకత్తా అషుతోష్ కాలేజి విద్యార్థి హేమముకర్జీ అను వాడును ఆంధ్రుడగు డి. రాజగోపాల్ అను నతడును 260 పౌనుల భారమును ఎత్తి ఆసియా యంతటికి ముస్లిమ్‌లకి ఎర్పరచిన రికార్డును సమములైనారు.

స్వాస్థ్యరక్షకు వ్యాయామం

కలకత్తా: ఆంధ్రదేశంనుంచివచ్చి బరువులెత్తడంలో బెంగాలుకంతేకూ మొనగాడనిపించుకున్న ప్రొఫెసర్ డి. ఆర్. గోపాల్‌గారు 10 తేదీన ఆంధ్ర ఎసోసియేషన్‌లో దేహబలం ప్రదర్శించారు. చూడవచ్చినవారిలో అన్ని రాష్ట్రాల వారూ ఉన్నారు. జగజెట్టికాగలవాడు గోపాల్‌గారని ప్రొఫెసర్ ఘోష్ చెప్పాడు. వ్యాయామం ఏర్పాటుచేసి స్వతంత్ర భారతం పౌరుల స్వాస్థ్యరక్షణ చేయవలసి ఉంటుందని గోపాల్‌గారు హెచ్చరిక చెప్పారు.

దక్షిణ ఇండియా లాన్ టెన్నిసు

మచిలీపట్నం, మార్చి 18: దక్షిణ ఇండియా లాన్ టెన్నిసు పందెములలో శుక్ర, శుక్ర, శనివారాలలో యీ క్రింది పోటీల ఫలితాలు నిర్ణయమైనవి.

సింగిల్స్: కవినపతి, స్వామినాథన్‌ను ఓడించెను. 6-3, 6-3 బాలచంద్రరావు, వీరభద్రరావును ఓడించెను. ఏ. ఇ. ఓవెన్ కెపర్‌ను ఓడించెను. 6-3; 6-2.

గౌస్ మహ్మద్ జే. డబ్ల్యూ. మోసస్‌ను 6-4; 6-4 తోను పూర్ణచంద్రరావును 6-2; 6-0 తోను ఓడించెను. బి. ఆర్. కవినపతి, సోహనలాలును 6-2, 6-4 తోను ప్రేమపాంథిఫర్కు మెటిఖాన్‌ను 6-3, 1-6, 7-5 తోను ఓడించాడు.

పురుషుల డబుల్సు యం. రామరావు జట్టు శ్రీపతిరావుజట్టును 6-2, 2-6, 6-1 కవినపతి జట్టు సైనీతారామస్వామి జట్టును 6-3; 7-5 తోను ముప్పవరపు రామారావుజట్టు స్వామినాథన్ జట్టును 10-8, 9-7 తోను ఓడించారు.

పోలీసులు ఆటలు

నెల్లూరు, మార్చి 15: ఈ జిల్లా పోలీసు ఉద్యోగుల ఆటలు నిన్న సాయంత్రం జరిగిన తర్వాత జిల్లా కలెక్టరు సభాధ్యక్షత వహించి గెల్చిన వారిని మెచ్చుకొనెను. జిల్లా పోలీసు సూపరింటెండెంటు భార్య బహుమతులు పంచెను. నెల్లూరు పడవ ప్రమాదంలో అశేషులను రక్షించిన కె. దొరస్వామిగారికి నూరు రూపాయలు బహుమతి లభించింది.

పొగాకు సంఘం

మార్చి 18: గుంటూరు ఇండియన్ పొగాకు సంఘం సాలుసరి ఎన్నికలు ఈ 11 న గుంటూరులో జరిగినవి. శ్రీ ఏకా ఆంజనేయులుగారు అధ్యక్షులుగా శ్రీ దేశరాజు రామారావుగారు కార్యదర్శిగా, ఆర్. రామదాసుగారు కోశాధిపతిగా ఎన్నిక అయినారు.

కీ॥ శే॥ సద్గురు మాణిక్యప్రభు

హైదరాబాదు సంస్థానం మాణిక్యనగరంలోని శ్రీ సద్గురు మాణిక్యప్రభుమహారాజుల పీఠస్థులును, చతుర్థాధికారులును శ్రీ సద్గురు శంకర మాణిక్యప్రభు మహారాజులు ఫిబ్రవరి 28 వ తేదీ శాంతి పరమపదించారు. వీరు 1936 లో పీఠమెక్కినారు.

తెనాలిలో హరిజనహాస్టల్ శంఖుస్థాపన

శ్రీమతి కొల్లా కనకరత్నతాయారమ్మగారు స్థాపించినహరిజనవాడలో శ్రీతిపురమల్లు శ్రీరాములుశ్రేష్ఠి దంపతులు ఈ 10వ తేదీ హాస్టల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు శ్రీ కొల్లూరి నాగబసవయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ధూరివిరాళా లిచ్చారు.

ఆర్షప్రదర్శనాలయము

గుంటూరు సభ తీర్మానం

గుంటూరు, మార్చి 16: నిన్న జరిగిన ఆంధ్ర ఇతిహాస పరిశోధక మండలి సమావేశములో ఈ తీర్మానాలు ఆమోదించారు.

నిపుణులైన ఆంధ్రులను ఏర్పరచి ఆర్కియాలజీ పాఠశాలలో తిక్కీయతు చేయమని ఆర్షశాఖాధిపతిని కోరినారు.

నాగార్జునకొండ స్తూపములు తదితర వస్తువులు రెండు సంవత్సరముల వరకు ఎచటికిని కదలింపమని మాట ఇచ్చినందుకు ఆర్షశాఖాధిపతిని అభినందిస్తూ ఈ రెండేండ్లలో వస్తు ప్రదర్శనశాల నిర్మించమని ఆంధ్ర మహాజనులను కోరారు.

ఈ మొదలైన ప్రాచీన వస్తు సముదాయము భద్రపరచి అందరూ చూచుటకు వీలుగా ఆంధ్రదేశములోని కేంద్ర స్థానమందు వస్తు ప్రదర్శనశాల కట్టుటకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కూడా తోడ్పడాలని కోరారు.

గోఖలే బాలమందిరం

నరసన్నపేట, మార్చి 16: సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీవారి గోఖలే బాలమందిరమును ఉగాది సాయంత్రం ఇచట డాక్టర్ పి. గురుమూర్తిగారు తెరచారు. కలిదండ్రులు లేనివారు 7 గురు ఇప్పటికి చేరారు. మరి 43 గురిని చేర్చుకుంటారు. ఉత్తరవిశాఖలో సర్వెంట్సు ఆఫ్ ఇండియా వారి వైద్య సహాయ కేంద్రములనుగురించి, బాలమందిరాన్ని గురించి సొసైటీ సభ్యుడు యల్. యస్. రావుగారు నివేదిక చదివారు. శ్యామసుందర మిశ్రా, డాక్టర్ పి. వైకుంఠం, పండిత వాసా సూర్యనారాయణ శాస్త్రి మున్నగు ప్రముఖులు ఉపన్యసించారు.

నౌపాడ ఆస్పత్రి నిర్వహిస్తున్న డాక్టర్ పి. గురుమూర్తిగారు ఉత్తర విశాఖ దుస్థితిని గురించి చెప్పారు. ప్రజలూ ప్రభుత్వమూ సాయపడాలన్నారు. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీవారి కృషిని మెచ్చుకొన్నారు.

యల్. యస్. సాహుగారు అభినందనాలు చెబుతూ బాలమందిరానికి ఆంధ్రుల సాయం అపేక్షించారు.

బందరు హిందూహైస్కూలు వార్షికోత్సవము

హిందూకాలేజి హైస్కూలు వార్షికోత్సవం మార్చి 7 న ఎడివనల్ జిల్లా మేజస్ట్రేట్ అధ్యక్షతన జరిగినది. హెడ్ మాష్టరు వంటిపాలెం రామయ్యగారు వార్షిక నివేదిక చదివారు. జిల్లాజడ్జి భార్య బహుమతులు పంచిపెట్టెను.

సారస్వతసంఘ వార్షికం

చిత్తూరుబోర్డు ఉన్నత పాఠశాలా సారస్వతసంఘం వార్షికోత్సవం నిన్న ఆర్. బి. రామకృష్ణంరాజుగారి అధ్యక్షతన జరిగినది. దోమా వేంకటస్వామిసుప్తగారు అష్టావధానం చేశారు.

అనకాపల్లి

మునిసిపల్ హైస్కూలు పాత విద్యార్థి సంఘం వార్షికోత్సవం ఈ 18 న శ్రీ ఆకెళ్ల సత్యనారాయణరావు పంతులుగారి అధ్యక్షతనను జరిగింది. గుళ్లపల్లి నారాయణమూర్తిగారి (విడాకులా?) అనే నాటకాన్ని ఆడారు.

ఆరోజే మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవం శ్రీ గ్రంథి రామమూర్తిశ్రేష్ఠి (వైర్మన్)గారి అధ్యక్షతను జరిగింది.

కవి సమ్మేళనం

హైదరాబాదు, మార్చి 16: ఇక్కడి అభ్యుదయ రచయితల సంఘ పక్షాన నీకంద్రాబాదులో శ్రీ సన్నిధానం శ్రీధర శర్మగారి అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది. పొట్లపల్లి రామారావు తుమ్మల వేంకట్రామయ్య, వెన్నంటి మాణిక్యరావు మున్నగువారు ఉపన్యసించారు.

CIGARETTE and TOBACCO prices increased due to Budget Changes

బడ్జెటు మార్పులవల్ల

సిగరెట్, పుగాకుధరలు హెచ్చింపబడినవి

గవర్నమెంటువారిచే నోటిఫై చేయబడిన గరిష్ఠ చిల్లరధరలు దిగువ తెలుపబడినవి.

	రు.	అ.	పై.
సిగరెట్లు			
క్యాడెట్ట్ మాగ్నమ్సు	10	0	6 0
ప్లేయర్సు వర్జీనియా	50	1	10 0
డిటో	10	0	5 0
విల్సు నేవీకట్	50	1	10 0
డిటో	10	0	5 0
సిజర్సు	10	0	4 0
ప్యాసింగ్ షో	50	1	0 0
డిటో	10	0	3 0
హనీ డ్యూ	10	0	3 0
పుగాకులు			
ప్లేయర్సు నోనేం	4 బౌ॥	4	14 0
త్రీ నన్సు	4 బౌ॥	4	10 0
గోల్డ్‌ఫ్లాకు	4 బౌ॥	4	6 0
ప్లేయర్సు ఎన్/సి. మీడియం	4 బౌ॥	4	6 0
టిట్టు యింగ్లీష్ కర్లువట్	4 బౌ॥	4	2 0
క్యాడెట్ట్ ఎన్/సి. మీడియం	4 బౌ॥	3	14 0
కూలీకట్ ప్లగ్	4 బౌ॥	3	6 0
బార్నీస్ ఐడియల్	2 బౌ॥	2	3 0
త్రేడ్ మిక్చర్	2 బౌ॥	2	1 0
దేర్సు వర్జీనియా బర్లు అయి	50 గ్రాము	1	5 0

ఎక్కువ చెల్లింపవద్దు

ఒరిజినల్ నోటిఫికేషన్‌లో నుండి పుదహరించినది.

సిగరెట్లు యేవైనా స్థానిక లేదా రాష్ట్రీయపన్నుకు లోబడియున్న యెడల, సదరు స్థలములలోని డీలర్లు యీ గరిష్ఠ ధరలకన్న సదరు పన్నుకు సరిపోవునంత హెచ్చుగా వసూలుచేయవచ్చును.

ISSUED BY
THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

CT/115

చాకలి మల్లీ పాడు చేశాడు!

—అన్నిటికీ ధరలు మండిపోతున్నయి

మరి యీ విధంగా వాడిని చేయటం సాగనిచ్చారా, మీ యిల్లు గుల్లచేస్తాడు. బాగా ఆలోచించండి — యిప్పటి ధరలతో — వాడు చింపే బట్టలను మరల కొనాలంటే ఎంత అవుతుందో! బట్టలు చెడగొట్టటానికి వాడు అవలంభించే పద్ధతులను యిక మనము సాగనివ్వకూడదంటే. అవి కేవలం మనకు నష్టమైనవి — యిప్పుడు ఆ పద్ధతులు అనవసరంటాను. ఎందుచేతనంటారా — సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధానంతో దుస్తులను చాలాబాగా పుండేటట్లు వుతుక్కొన వచ్చును. ఇది చాల సులువైన మార్గం — బండకేసి బాదటం, గట్టిగాకొట్టటం — యిటువంటివేమీ అక్కరలేదు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు బట్టల మురికిని తొలగించి, చాకలాడికంటె యెక్కువ తెల్లగాను, శుభ్రంగాను చేస్తుంది — పైగా ఒక్కనూలు పోగుకూడా చెడగొట్టదు. ఈ స్వల్ప విషయములను మీ పని మనిషికి బోధపరచి, అన్ని దుస్తులు ఇంటివద్ద సన్‌లైటుతో వుతుక్కోటంవల్ల చక్కగా బట్టలను చాల కాలము మన్నునట్లు చేసుకొని డబ్బుకూడా ఆదాచేసుకుంటూ వుండవచ్చు.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి. 2. తరువాత సబ్బు బట్టకు పట్టించండి. మురికిగావున్న చోట సన్‌లైటు బాగాపట్టించవలెను. 3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతకేసిగాక కళ్ళతోగాని దాచవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికి నంటటిని వస్త్రమునుండి వదల్చును. 4. మురికి అంటియు పోయేటట్టు బట్టలను బాగా వుసమండి, బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బు పట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

A-70-149 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

అరఖాను యుద్ధరంగమున దాడికి వెళలనున్న ప్లాయిటు కమాండరు విమానం.

రెజిస్ట్రేషన్‌కొరకు యీ ప్రాస్పెక్టస్ ద్రవ్ మొట్టి, మద్రాసు, జాయింటు స్టాక్ కంపెనీల అసిస్టెంటు రిజిస్ట్రారుగారివద్ద దాఖలు చేయబడినది.
కంపెనీ షేర్లను జారీచేయుటకు, మద్రాసులోని, మద్రాసు స్టాక్ యెక్స్ఛేంజ్ అసోసియేషన్ లిమిటెడ్ వారికి త్వరలోనే దరఖాస్తు చేయబడును.

భారతదేశ రక్షణచట్టము 94-A రూలు క్రింద యీ యిష్యూకు కేంద్ర ప్రభుత్వమువారి అనుమతి పొందనమైనది. ఈ యనుమతి యెసంగుటలో, దీనికి సంబంధించిన యే స్కీములయొక్క ఆర్థికస్థితికుగాని, యిచ్చిన స్టేటుమెంటుల యదార్థతకుగాని, వెల్లడించిన అభిప్రాయములకుగాని, యిండియా గవర్నమెంటువారు యేవిధమైన బాధ్యత, తీసికొనరని స్పష్టముగా తెలిసికొనవలెను.

ది మెక్ లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మస్యూటికల్సు, లిమిటెడ్.

అనుమతిపొందిన మూలధనము ... రు. 10,00,000

షేరు 1-కి రు 10/-ల చొప్పున 60,000 ఆర్డినరీ షేర్లుగాను, షేరు 1-కి రు 10/-లచొప్పున 40,000 5% ఇన్‌కంటాక్సుఫ్రీ క్యుములేటివు ప్రిఫరెన్సు షేర్లుగాను విభజింపబడినవి.

జారీచేసిన మూలధనము ... రు. 5,00,000

షేరు 1-కి రు 10/-ల చొప్పున 30,000 ఆర్డినరీ షేర్లుగాను, షేరు 1-కి రు 10/-లచొప్పున 20,000 5% ఇన్‌కంటాక్సుఫ్రీ క్యుములేటివు ప్రిఫరెన్సు షేర్లుగాను విభజింపబడినది.

దిగువవిధముగా చెల్లింపవలెను:

ఆర్డినరీ షేర్లు: దరఖాస్తుతో రు 2-8 లు అలాటుమెంటు సిదప రు 2-8 మిగతా సొమ్ము ఒకసెలకు తక్కువ గాని వ్యవధితో అడిగినప్పుడు తడవకు రు 2-8

ప్రిఫరెన్సు షేర్లు: దరఖాస్తుతో షేరు 1-కి రు 5/-లు. అలాటుమెంటు సిదప షేరు 1-కి రు 5/-లు.

పైన తెలిపిన యిష్యూలో డైరెక్టరులు, వారి స్నేహితులనుండి 24,000 ఆర్డినరీ షేర్లకును, 6,000 ప్రిఫరెన్సు షేర్లకును దరఖాస్తులు చేరినవి. ఇవి పూర్తిగా అలాటు చేయబడును. జారీచేసిన మూలధనములో మిగతా సొమ్ము రు 2,00,000 లకు 6,000 ఆర్డినరీషేర్లున్ను, 14,000 ప్రిఫరెన్సుషేర్లున్ను ఇపుడు ప్రజలకు ఆఫరుచేయబడుచున్నవి.

షేర్లజాబితా 26-3-1945 నాడు తెరవబడి, 6,000 పైగా ఆర్డినరీ షేర్లకును, 14,000 పైగా ప్రిఫరెన్సు షేర్లకును దరఖాస్తులు చేసినట్లు అందినా వేయబడిన వెంటనేగాని యెటులైనను 29-3 1945 తేదీనాటికి దాటకుండాగాని ముగింపు చేయబడును.

డైరెక్టర్లు:

1. దివాన్ బహదూర్ సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్ గారు, సి. బి. యి. చేర్మన్, మేనేజింగు యేజంటు: పంకజ మిల్సు, లిమిటెడ్; ప్రెసిడెంటు: మద్రాసు కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్; మద్రాసు హ్యాండ్ లూం వీవర్సు ప్రొవిన్షియల్ కోఆపరేటివు సొసైటీ లిమిటెడ్; చేర్మన్: సౌత్ యిండియా మిల్లు ఓనర్సు అసోసియేషన్, కిర్లంపూడి షుగర్ మిల్సు లిమిటెడ్; డైరెక్టర్: తిరుమూర్తి మిల్సు లిమిటెడ్; శ్రీ బాలసుబ్రహ్మణ్య మిల్సు లిమిటెడ్; హిందూస్థాన్ యిన్‌వెస్టుమెంటు అండ్ ఫైనాన్షియల్ ట్రస్టు లిమిటెడ్; కోయంబత్తూరు జనోపకారనిధి లిమిటెడ్; విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్; కోయంబత్తూరు కరుణానిధి లిమిటెడ్; వగైరా, అవనాశిరోడు, కోయంబత్తూరు
2. రావు సూర్యారావుగారు, బి. ఏ. బి. ఎల్. డైరెక్టరు: రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా (మద్రాసు లోకల్‌బోర్డు) విశాఖపట్టణం యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; కిర్లంపూడి షుగర్ మిల్సు లిమిటెడ్; అనకాపల్లి యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; ఉడిపి యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; చికాకోల్ యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; కూర్గు యెలెక్ట్రిసిటీ కంపెనీ లిమిటెడ్; పిఠాపురం
3. రాజ్యసేవ ప్రవీణ, డాక్టర్ సి. వి. చంద్రశేఖరన్ గారు, ఎం. ఏ (Oxon) డి. లిట్. (Hon) యెక్సు ప్రోవైస్ చాన్సెలర్, ట్రావెన్కూరు యూనివర్సిటీ, డైరెక్టరు, ట్రావెన్కూరు కెమికల్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్; [illegible]
4. లెఫ్టినెంట్ కలనల్ తాడేపల్లి శంకరశాస్త్రిగారు, ఐ ఎం ఎస్ (రిటైర్డు) ఎం. బి. అండ్ సి. ఎం. త్యాగరాయనగర్, మదరాసు.
5. శిష్టా వెంకటరావుగారు, ఎం. ఎస్. ఎం. ఏ. (లండన్) మేనేజింగు డైరెక్టరు, అడాప్టర్సు లిమిటెడ్ డైరెక్టర్, అడ్‌సైట్సు లిమిటెడ్, 12, రాంపార్టరో, బొంబాయి
6. కే. వి. సుబ్బారావుగారు, బి. ఎస్ సి (Eng.) ఏ. ఎం. ఐ. యి. యి, ఏ యం. ఐ యి., డైరెక్టర్ & మేనేజింగు యేజంటు; కిర్లంపూడి షుగర్ మిల్సు లిమిటెడ్; డైరెక్టర్, గుడివాడ యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; ఉడిపి యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్; ఆంధ్ర యిన్సురెన్సు కంపెనీ లిమిటెడ్; కూర్గు యెలెక్ట్రిసిటీ కంపెనీ లిమిటెడ్; సాలూరు, పార్వతీపురం యెలెక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్; చికాకోల్ యెలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్. మేనేజింగు డైరెక్టరు, మెక్ లెక్ యింజనీరింగ్ కంపెనీ లిమిటెడ్, 99-ఏ, ఆర్మీనియన్ వీధి, మద్రాసు (యెక్సు ఆఫీషియో).

శాస్త్ర, వైద్య, సలహాసంఘము:

మేజర్ ఎం. జి. నాయుడుగారు, ఎం. బి. అండ్ సి. ఎం. (Edin) ఎమెరిటస్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ (డక్కన్).

రావుబహదూర్ డా॥ ఎం.ఆర్. గురుస్వామి మొదలియార్ గారు, బి. ఏ యం. డి. అండ్ సి. ఎం. - కీల్పాకు, మదరాసు.

డాక్టర్ వి. రామకామత్ గారు, ప్రెసిడెంటు, మద్రాసు మెడికల్ కౌన్సిల్ - 147 పురశవాకం హైరోడు, మదరాసు.

డాక్టర్ ఏ. వాసుదేవన్ గారు, ఎం. బి బి. ఎస్. వేపేరి, మదరాసు.

మేనేజింగు యేజంట్లు:

మెసర్సు కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ,
99-ఏ, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌన్, మదరాసు.

బ్యాంకర్లు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్. బ్యాంక్ ఆఫ్ జైపూర్, లిమిటెడ్. యిండియన్ బ్యాంకు, లిమిటెడ్. ఆంధ్రబ్యాంకు, లిమిటెడ్.

ఆడిటర్లు

మెసర్సు శాస్త్రి అండ్ షా, యిన్‌కార్పొరేటెడ్ అకౌంటెంట్లు, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌన్, మదరాసు.

కంపెనీ బ్రోకర్లు

మెసర్సు దలాల్ అండ్ కో., బొంబాయి, మద్రాసు స్టాకు యెక్ఛేంజి అసోసియేషను, సేమనల్ యిన్సూరెన్సు బిల్డింగ్సు, యెస్ప్లనేడ్, జి. టి. మదరాసు.

టెక్నికల్ ప్లానింగు ఆఫీసర్:

హెచ్. రీరింక్, (హాలెండు దేశీయుడు).

కన్‌సల్టింగు కెమిస్టు

డాక్టర్ కే. వి. గిరిగారు, డి. ఎస్. సి. ఏ. ఐ. ఐ. ఎస్‌సి., ఎఫ్. ఏ. ఎస్‌సి. బయోకెమిస్టు, యిండియన్ యిన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు, బెంగుళూరు.

వాస్తుశాస్త్ర సలహాదారు

ఎల్. ఎం. చిలీలుగారు, ఎఫ్. ఆర్. ఐ. బి. ఏ., ఏ. ఎం. టి. పి. ఐ, చార్టర్డు ఆర్కిటెక్టు అండ్ టౌన్ ప్లానింగు కన్‌సల్టెంటు, మదరాసు.

లీగల్ అడ్వయిజరు

పి. ఆర్. శ్రీనివాసన్ గారు, ఎం. ఏ. బి. ఎల్. అడ్వకేటు, శ్రీపురం, మదరాసు.

ఫ్యాక్టరీ నిర్మాణస్థలం: తిరువళ్లూరు (బెంగళ్పట్టుజిల్లా).

రిజిస్టర్డు ఆఫీసు: 99-ఏ ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.

—ప్రాస్పెక్టసు—

కంపెనీ ఉద్దేశ్యములు

1. ఈ కంపెనీ మెమొరాండం అండ్ ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్‌లో తెల్పిన ఉద్దేశ్యముల నన్నిటిని గాని, కొన్నిటిని గాని కొనసాగించుటకును, ప్రత్యేకించి ఔషధ ద్రవ్యములు, మందులు, ధర్మస్యుటికల్ స్పెషాలిటీస్, బలవర్ధకాహారములు, పానీయములు, టీకాల వాక్సీను, సేరా మొదలగు జంతు సంబంధమగు పుండ్లకు విషనివారకౌషధములు, పురుగులను క్రిములను సంహరించుమందులు తయారుచేయు వ్యాపారము చేయుటకును ఏర్పరుపబడినది.

ఈ ప్రాస్పెక్టసు 15-వ పేరా (iv) లో వివరించిన రీతిని ఈ కంపెనీ మచిలీపట్నము సందలి ది ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింతెటిక్సు యొక్క ఆస్తులన్నిటిని తమ క్రింద తీసికొనుటకు అంగీకరించినది. సదరు ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింతెటిక్సు 1941 సంవత్సరం నుంచి ఒక ప్రొప్రయిటరీ సంస్థగా పనిచేయుచు ఈ రాజధానిలో మంచి పేరు సంపాదించి యున్నది. ఈ సంస్థయొక్క ఔషధములలో మిక్కిలి పేరుపొందినవి పోపులోజెన్, ఇది ఒక లివర్ ఎక్‌స్ట్రాక్టు ప్రొడక్టు. ఫెర్రండజెన్, ఇది విటమిన్లు చేరిన ఒక మాల్టు ప్రొడక్టు. టెటజెన్, ఇది 'బి' విటమిన్ కాంప్లెక్సు ప్రొడక్టు. ఎడ్‌కోహాల్టు, కాడ్లివర్ ఆయిలు కలిసిన మాల్టు ఎక్‌స్ట్రాక్టు సిరప్ లాక్టోఫాస్, ఇది పిల్లలకు టానికు ఇంకను ఈస్టరన్ డ్రగ్సు అండ్ కెమికల్సు తయారుచేసిన అనేకరకములైన స్పెషలైజుడు కెమికల్ ఆంప్యూల్సును, బ్రిటిషు ఫార్మకోపియా ప్రిపరేషనులను నాణ్యమునకును, పటుత్వమునకును సుప్రసిద్ధమయి యున్నవి. కాబట్టి మెక్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మస్యుటికల్సు, లిమిటెడ్ ఆరంభము నుంచియే తమ మాన్యుఫాక్చరింగ్ ప్రోగ్రామును సాగింపగలరు.

ప్రయోజనములు

2. దేహపోషక ద్రవ్యములు పరియగు పాళ్ళలో నుండు ఆహారము మిక్కిలి ముఖ్యము. పెద్దపెద్ద శాస్త్రజ్ఞులు తరచు నొక్కి వక్కాణించియే యున్నారు కాని ఇందుకు గాను సక్రమమగు కృషి లేకపోవుటవలన, సహజసంపద ఎంత పుష్కలముగా నుండి నుంచినను, భారతదేశమున నింకను సరిగ్గా తింటికిలేకున్నది. ప్రొటయిను కాంసెంట్రేటెడ్సు, యీస్టు ఎక్‌స్ట్రాక్టు, ప్రొసెస్డు సీరియల్ ఫుడ్సు, మాల్టులు, టెనరేలు మొదలగు దేహపోషకాహారములు ఈ దేశమున ఇంకను బాహుళ్యమునకు అందుబాటును ఎత్తున తయారగుటలేదు. ఇతర దేశముల నుండి దిగుమతియను ఒరల్ పైరు, హార్లిక్సు, గ్లాక్సో, ఆస్టర్ మిల్కు, బీమాస్సోర్సు, బోరన్ విటా, కాగన్ ఫ్లేక్సు, మొదలునవి భాగ్యవంతులు వాడుచుండెడివే యైనను, ఎక్కువ ఖరీదైనవగుటచేత సామాన్యజనముల కందుబాటులో లేకున్నవి. కాబట్టి ఉత్తమతరగతి ఆహారపదార్థములను సంపారపక్షమను ధరలకు బాహుళ్యముగా తయారుచేయుట యనునది ఈ కంపెనీయొక్క ముఖ్యోద్దేశములలోనొకటి.

దేహపోషక ద్రవ్యములలో విటమినులు మిక్కిలి ముఖ్యమైనవి. దేశమున లభించు ముడిపదార్థముల నుండి విటమిన్ కాన్సెంట్రేటును తయారుచేయు విధానములు పెంపొందింపబడినవి. ఈ ప్రాడక్టుల విలువను ప్రజలు అంతికంత కెక్కువగా గ్రహించుచున్నారు. ఈకంపెనీ తయారుచేయదలచిన ప్రాడక్టులకు దేశములో మార్కెటులభించును

భారతదేశము ప్రతి సంవత్సరము సుమారు 32 లక్షల విలువగల ముడి ఔషధ ద్రవ్యములను ఎగుమతిచేయును. ఇక ఇంచుమించు రు 275 లక్షల విలువగల తయారుచేసిన ఔషధ ద్రవ్యములును, ఔషధములను దిగుమతిచేయును. బ్రిటిషు ఫార్మకోపియాలో తెల్పిన ఔషధ ద్రవ్యములకు సంబంధించిన మొక్కలు, మూలికలలో 75% భారతదేశమున లభించుచుండగనే స్థితి ఇట్లున్నది. ఉదాహరణకు ముషిణిగింజలు ఏటేటను రు 32,000 ల విలువగల మొత్తము ఎగుమతి చేయబడుచుండగా, అందునుంచి తయారుచేయబడు స్ట్రిక్‌నైన్, బ్రుసైన్ మొదలగు ఔషధ ద్రవ్యములు ఇంచుమించు రు 11 లక్షల రూపాయల విలువగల మొత్తము దిగుమతి యగుచున్నవి. ఔషధద్రవ్యములకును, మందులకును, ఆహారపదార్థములకును ఇతర దేశములమీద ఎంత ఆధారపడి ఉన్నామో ఈ క్రిందిపట్టీలవలన కొంత తెలియగలదు.

సంవత్సరము		ఓషధులు మందుల దిగుమతులు		మూలు పేటెంటు ఆహారపదార్థములు; దంతులలోనూ సీసాలలోనూ నిలువ చేయబడు తదితర పదార్థముల దిగుమతులు
1937-38	....	రు. 2,60,32,405	....	రు. 1,94,95,000
1938-39	....	రు. 2,48,41,461	....	రు. 1,86,93,000
1939-40	....	రు. 2,61,21,000	....	రు. 1,98,93,000
1940-41	....	రు. 2,18,69,000	....	రు. 1,77,11,000
1941-42	....	రు. 2,77,76,000	....	రు. 2,07,05,000

ఈ ప్రాడక్టులు దొరకుటలో ఇప్పుడు పడుచున్న ఆటంకములను గమనించి శీఘ్రగా ఒక సర్వే చేయబడినది. ఇందువలన దేశములో లభించు ముడి పదార్థములను అల్పవ్యయముతో ప్రయోజన పరచుటకు కావలసినంత అవకాశము కలదని తెలిసినది. పెద్ద ఎత్తున అన్నిరకముల ఆహార పదార్థములను, ఔషధ ద్రవ్యములను తయారు చేయుము చెప్పకొనదగిన వైజ్ఞులు నున్న కంపెనీ దక్షిణ భారతమున లేదు కాబట్టి మద్రాసు వంటి కేంద్రస్థానమున హెడ్ క్వార్టర్సుగా స్థాపింపబడుచున్న ఈ కంపెనీ మిక్కిలి జయప్రదము కాగలదు.

తయారుచేయువాటి ప్రోగ్రాం

తయారుచేయు వాటి ప్రోగ్రాము ప్రవీణులచే అతి శ్రద్ధగా నిర్ణయింపబడినది. ఈ క్రింది వాటిని తయారుచేయ తలపెట్టబడినది.

(A) ఆహారపదార్థములు

1 మాల్టు ఆహారములు. 2 ప్రొటైన్ సారములు 3. విటమిను సారములు. 4. ఈస్టు ఆహారము, యీస్టు సారము. 5. పానీయములు 6. ప్రొసెస్డు సీరల్ ఫుడ్సు.

(B) ఔషధద్రవ్యములు

1. టించరులు. 2. ఇంజక్షన్లు. 3. లివర్ ఎక్‌స్ట్రాక్టులు. 4. హార్మోనులు, అడ్రినలిన్, పిటూట్రిన్, ఇన్‌సులిన్ మొదలగునవి 5. డైజెస్టివ్ ఎన్‌జైమ్సు, ఎన్‌జైం ప్రొడక్టులు, పెప్సిన్, పాపైన్, పాన్‌క్రియేటిన్, డిస్‌టేస్టు, రెన్నెటు మొదలగునవి. 6 ఆంటిసెప్టిక్సు, ఇన్‌సెక్టిసైడ్సు, పెన్‌సిలిన్ ప్రిపరేషనులు సహా. 7. ఇతర ప్రొడక్టులు, పెప్‌టోన్సు, పెప్‌టోను ప్రొడక్టులు, మలేరియామందులు, గ్లూకోస్, టార్టారిక్ ఆసిడ్, సిట్రిక్ ఆసిడ్, బైల్ సాల్టులు, ధర్మస్యుటికల్ స్పెషాలిటీస్.

జంతువధశాలలో పారవేయు జంతువుల పాట్టలు, కాలేయములు, గ్రంథులు, అగ్న్యాశయము మొదలునవియును, నక్సువామికా, కలబంద, వాసక, సేలతంగేడు, సుగంధపాల మొదలగు ముడి ఔషధ ద్రవ్యములును, రాగి, వేరుశనగ మొదలగు ముడి ధాన్యములును, ఈ పరిశ్రమకు కావలసినవి ఈ రాష్ట్రమున పుష్కలముగా లభించును. పై ప్రొడక్టులలో వీటిని వినియోగించుటకు కంపెనీ ఒక ప్రణాళికను సిద్ధపరచియున్నది.

శాస్త్రప్రవీణులు

4. డచ్ దేశస్తులును, సుప్రసిద్ధ రసాయనశాస్త్రజ్ఞుడునగు హెచ్. రీరింక్ గారి నవలను సంపాదించు అదృష్టం యీ కంపెనీకి లభించినది. వీరు హాలెండులోను, సెదర్లాండ్ ఈస్టు ఇండీసులోను, ఇండియాలోను 25 సంవత్సరములున్నా విశేషానుభవమును గడించినవారు. వీరు ఈ కంపెనీ టెక్నికల్ ప్లానింగ్ ఆఫీసరుగానుండి ఫ్యాక్టరీపనిని నిర్వహించుచు, అజమాయిషి చేయుచుండెదరు బెంగుళూరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో బయోకెమిస్టుగను, కూనూరు, న్యూట్రిషన్ రిసెర్చి లేబరేటరీలలోను ఉండి యుండిన డాక్టర్ కే. వి గిరిగారు, డి. యస్. సి., యి. ఐ ఐ. యస్‌సి., ఎఫ్. ఏ. యస్‌సి కన్‌సల్టింగు కెమిస్టుగా ఉండెదరు. ఆహారపదార్థములలో వారి ప్రత్యేకానుభవము జ్ఞానము అపారమైనది. ఇవి ఇపుడు కంపెనికి లభింపగలవు. శ్రీ జె. జె. రావుగారు, యం. యస్‌సి, ఎ. ఐ ఐ. యస్‌సి. పూర్వము, బెంగుళూరున ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో నుండిరి. ఇప్పుడు మచిలీపట్నము, ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింతెటిక్సులో చీఫ్ కెమిస్టుగా నున్నారు కంపెనీ ఫార్మస్యుటికల్ సెక్షను వారి భార్జిలో ఉండును.

శాస్త్ర, వైద్య సలహాసంఘం

5. కి 26-2-1945 తీర్మాన ప్రకారము డైరెక్టరులు, సుప్రసిద్ధులగు శాస్త్రజ్ఞులు, వైద్యశాస్త్రజ్ఞులతో కూడిన ఒక సహాసంఘమును ఏర్పరచిరి. ఈ సంఘముయొక్క సలహాను, సహాయము ననుసరించి ఈ కంపెనీ ప్రొడక్టులు స్టాండర్డ్సుయిజు చెయ్యబడును.

సెంట్రల్ రీసర్చి, టెస్టింగు లేబరేటరి

6. ప్రారంభంనుంచి ఒక సెంట్రల్ రీసర్చి, టెస్టింగులేబరేటరి స్థాపించుటకు సంకల్పముకలదు. సుప్రసిద్ధులైన శాస్త్రజ్ఞులు, వైద్యుల సలహాతోను, పరిశీలనతోను, లేబరేటరీలో తీవ్రముగా పరిశోధనలు గావింపబడును. మార్కెటులో అమ్మకమునకు పెట్టకముందు, యీప్రొడక్టులు సరిగా పరీక్షింపబడి స్టాండర్డైజ్ చేయబడును.

ఫ్యాక్టరీ నిర్మాణస్థలము

7. ఫ్యాక్టరీని తిరువళ్లూరులో నిర్మించుటకు నిశ్చయింపబడినది. బొంబాయి, బెంగుళూరు, కొచ్చిన్, బెంగుళూరుకు ప్రధాన రైల్వేలైనమీద, తిరువళ్లూరు, మద్రాసు నుండి 25 మైళ్ల దూరంలో వున్నది. ఇచటి రవాణా సౌకర్యములు బాగా వున్నవి హెచ్చుమంది కూలివారు చౌకగా లభింపగలరు. పెట్టూర్ హైడ్రోయెలెక్ట్రిక్ సిస్టం నుండి విద్యుచ్ఛక్తి సరఫరాకాగలదు. ఫ్యాక్టరీకిగాను, రైల్వేస్టేషన్ ఆనుకొని సుమారు 25 యకరములవిస్తీర్ణముగల భూమి తీసికొనవలసినది. క్రమపద్ధతిలో కొన్ని ముఖ్యమైన మొక్కలు, ఓషధులు మొలిపించి ఒక శోధనసాగుబడి భూమిని నిర్వహించుటకు యింకను 50 యకరములు తీసికొనుటకు సంకల్పము కలదు. ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింతెటిక్సువారి మెషినరీ, పరికరములలోనున్ను యింకను అవసరమైన క్రొత్త పరికరములతోనున్ను ప్రస్తుతము మచిలీపట్నములో పని జరుగుచుండును. కార్యక్రమము ననుసరించి ప్రొడక్టులు అచటనే తయారగుచుండును. తిరువళ్లూరులో ఫ్యాక్టరీ బిల్డింగులు పూర్తియైన తరువాత మచిలీపట్టణము నుండి యంత్రసామగ్రి యావత్తు తిరువళ్లూరుకు మార్చబడును.

మెషినరీ

8. మచిలీపట్టణం ఫ్యాక్టరీకి సాలుకు రు2,00,000 ల వుత్పత్తికి సరిపడు. వ్యాక్యుం పంపులు, యెలెక్ట్రిక్ మోటార్లు, డిస్టిలేటర్లు, స్టీమ్ బైలర్ మెషీన్లు, బాలిస్‌చేయు మెషినలు వగైరా కొంత మెషినరీయున్నూ పరికరములున్నూ పై ఫ్యాక్టరీకి క్రొత్తగా చేర్చవలసియున్నది. వీటిని మేనేజింగు యేజంట్లు యిచ్చరకే కొనియున్నారు. అవి అనంతరం కంపెనీవారికి ట్రాన్సుఫరుచేయబడును. ఇంకను కావలసిన మెషినరీ స్థానికముగా చేయించబడుచున్నది.

అంచనాలు

9. సాధకబాధకము లన్నియు బాగా యోచించియే ప్రవీణులు యీ స్కీమును యావత్తు యేర్పాటుచేసియున్నారు. యుద్ధానంతరము వ్యాపారపోటీలో ధరలు పడిపోవచ్చునన్న విషయముగూడ గమనింపబడినది. తయారుచేయుటకు కార్యక్రమములో నిర్ణయించుకొన్న వివిధరకములైన ప్రొడక్టుల విషయములో, యిని యుద్ధానంతర పోటీ ధరలకు నిలబడుటయేగాక మంచి లాభము చేకూర్చగలవని వారి దృఢనమ్మకము.

మొదటి సంవత్సరములో అంచనా వేసిన వుత్పత్తి విలువ మొత్తము రు 8,00,000 లు. క్రమేణా ప్రతి సంవత్సరము పెరుగుచూ మొత్తము సంవత్సరములో 25 లక్షలరూపాయలు విలువగల వుత్పత్తి తయారుకాగలదని తలంపబడినది. కంపెనీ ప్రొడక్టులను ప్రజలలో వ్యాప్తిపరచి జయప్రదముగా అమ్మకము చేయుటకుగాను, సమర్థనీయమైన ఒక విక్రయసంస్థ (Sales Organization) యేర్పాటుచేయబడినది. మొత్తము వుత్పత్తిలో నూటికి 15 నుండి 20 వరకు నికరలాభము సులభముగా రాగలదు. ఈవిధంగా లాభము హుమారు రు 1,50,000 చేకూరగలదు. సదరు అంచనాలనుబట్టి షేర్ల మీద మంచి డివిడెండు సంచిపెట్టవచ్చునని డైరెక్టర్లు విశ్వసించుచున్నారు.

ఫార్మస్యూటికల్ కంపెనీల వాటాలు జనాదరణపొందిన పెట్టుబడులు. దిగువ చూపిన పట్టికనుబట్టి ప్రస్తుతము పనిచేయుచున్న కొన్ని భారతీయసంస్థలయొక్క వాటాలధరలు, లాభములు తెలియగలవు.

కంపెనీ పేరు	చెల్లించిన మూలధనము	షేరు 1-కి చెల్లించిన అడినది (ఆర్డినరీ)	వాటాధరలు (మునూరు)	నూటికి డివిడెండు
బెంగాల్ కెమికల్ & ఫార్మస్యూటికల్సు	రు. 20,00,000	రు. 100	రు. 490	19
అలెంబిక్ కెమికల్ వర్కు	రు. 10,00,000	రు. 100	రు 380	12
కెండ్ అండ్ కంపెనీ	రు. 4,00,000	రు. 20	రు. 520	12
ఫ్రాంకురాస్	రు. 3,30,000	రు. 6	రు. 8/6/-	8½
స్కిన్ ఫ్లాస్టర్స్	రు. 5,25,000	అ. 4	రు. 5/4/-	100

మేనేజిమెంటు

10 మెసర్సు కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీవారు కంపెనికి 20 సంవత్సరముల వరకు మేనేజింగు యేజంట్లుగా నియమింపబడియున్నారు. వారికి సెలకు రు. 750/-ల ఆఫీసు అలవెన్సున్ను కంపెనీ నికరలాభములో 10% న్నూ యివ్వబడును.

పరిపాలన వర్గములో మంచి పేరుకలిగిన వ్యాపారస్థులు కలరు. మేనేజింగు యేజన్సీ ఘనమునకు చెందిన శ్రీ కే వి. సుబ్బారావుగారు సుప్రసిద్ధులు. కిర్లాంపూడి షుగర్ మిల్సు లిమిటెడ్‌తో సహా, దక్షిణ యిండియాలో అనేక జాయింటు స్టాక్ కంపెనీలయొక్క నిర్వహణముతో సంబంధము కలిగిన అనుభవవ్యాపారస్థులు.

డైరెక్టర్ల అర్హత వారి పారితోషికము

11. ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషను క్రింద, యెక్సు అఫీషియో డైరెక్టరు తప్ప, ప్రతి డైరెక్టరును రు. 5,000 షేర్ల వ్యాల్యుగల కంపెనీ వాటాలు కలిగియుండవలెను. యెక్సు అఫీషియో డైరెక్టర్లు సహా ప్రతి డైరెక్టరుకు తిరుహాజరైన ప్రతి బోర్డు మీటింగుకరకు 50/- ల వంతున సిటింగు ఫీజు యివ్వబడును. ఏ డైరెక్టరునైనా ప్రత్యేక పని చేయుటకు పురమాయించినచోట వారికి తగిన పారితోషికము యిచ్చుటకు డైరెక్టర్లకు హక్కు వున్నది.

డైరెక్టర్ల యింటరెస్టు

12. కంపెనికి ప్రమోటర్లు, మేనేజింగు యేజంట్లు అయిన మెసర్సు కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ యొక్క మేనేజింగు పార్టనరుగా శ్రీ కే. వి. సుబ్బారావుగారు యింటరెస్టు కలిగియున్నారు. మరియు, యీ ప్రాస్పెక్టస్ క్లాజు 15 (IV) లో నుదహరింపబడిన అగ్రిమెంటు ప్రకారము, తనకు సంక్రమించిన హక్కులను యావత్తు ట్రాన్సుఫరుచేయుచు, కంపెనీ వారితో తాను చేసికొన్న అగ్రిమెంటులో ఒక పార్టీగా వున్నంతవరకు గూడ సదరు శ్రీ కే.వి. సుబ్బారావుగారి కింటరెస్టుగలదు.

ప్రారంభ వ్యయములు

13. కంపెనీ అభివృద్ధికి, నిర్మాణమునకు రిజిస్ట్రేషనుకు వగైరాలకు ప్రారంభవ్యయములు రు 15,000 కు మించనివి అంచనా వేయబడినది. ఈ మొత్తము కంపెనీవారే భరించెదరు. ఈ మొత్తములో, చందాలు సేకరించుటకుగాను బ్రోకర్లకు, కమీషన్ యేజంట్లకు, అండర్‌రైటర్లకు యివ్వవలసిన బ్రోకరేజీగాని కమీషన్‌గాని ఇతర అండర్‌రైటింగు చార్జీలుగాని చేరియుండలేదు.

కనీసచందా ప్రమాణము

14. డైరెక్టర్లు వాటాలు అలాటుచేయుటకు కావలసిన చందా కనిష్టప్రమాణము రు 3 లక్షలు ఈ మొత్తమునకు యిచ్చినవారికే చందాలు వేయబడినందున, డైరెక్టర్లు వెంటనే అలాటుమెంటుకు గడంగెదరు.

పత్రములు

15. దిగువ కంట్రాక్టులు చేసికొనబడినవి:

(i) కంపెనీ ఒకపక్షముగాను, మెసర్సు కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ మరియొకపక్షముగాను సదరు మెసర్సు కే.వి సుబ్బారావు అండ్ కంపెనీవారిని యీ ప్రాస్పెక్టసులో 10 వ క్లాజునందు తెలుపబడిన వారితో పేరుముందర 20 సంవత్సరముల వరకు మేనేజింగు యేజంట్లుగా నియమించుచు గావించుకొనబడిన అగ్రిమెంటు.

(ii) తిరువళ్లూరులో కంపెనీ వారు కొన్నభూములు, విక్రయపత్రములు మొదలైన వివరములు దిగువ చూపబడినవి:

తేది	భూమి విస్తీర్ణము	సర్వే నెంబరు	ఖరీదు	ఎవరివద్ద కొన్నది
14-2-45	ఎ. టి. సి. 50 బంగారాలో	491	రు. 2,000	శ్రీమతి తిలావతిఅమ్మాళ్, 1/65 పొన్నప్ప చెట్టిపేట, పి. టి. మదరాసు.
16-2-45	1-83	493/1B& 493/2B	రు. 900	శ్రీకుల్లా పండితార్, శ్రీమతి పాపమ్మాళ్, తదితరులు, పెరియకుప్పంగ్రామం, తిరువళ్లూరు.
19-2-45	1-64	480/1	రు. 2,000	శ్రీ ఎం. కేశవులునాయ్డు, తదితరులు, పెరియకుప్పంగ్రామం, తిరువళ్లూరు.
19-2-45	0-73	478/1	రు. 1,500	శ్రీమతి తాయారమ్మాళ్, ముచ్చిపేట, తిరువళ్లూరు.
19-2-45	2-7	483	రు. 1,200	శ్రీమతి భాగ్యమ్మాళ్, పెరియకుప్పం పేట, తిరువళ్లూరు.
19-2-45	1-97	493/1 A 493/2 A	రు. 800	శ్రీ నరసింహాచారి తదితరులు, పెరియకుప్పంగ్రామము, తిరువళ్లూరు.
5-3-45	1-42	491/2	రు. 1,000	శ్రీ కే. రమణారావు, అడ్వకేటు, 33 కార్ స్ట్రీట్, తిరువళ్లూరు.

(iii) సం॥ 1-కి రు 350/-ల కవులుమీద తొంభైతొమ్మిది సంవత్సరాలకు తిరువళ్లూరు తాలూకా, పెరియకుప్పం గ్రామములో 20 సెంబరులో నంజ, పుంజభూములయ 13-76 ట్లు కంపెనీకి కవులుకు యిచ్చినట్లుగాను, కంపెనీవారు ఒక పక్షముగాను శ్రీయుతులు పి. ఏ. గోవిందరాజదాస్, పి ఏ. సంజీవరాయదాస్, పి ఏ. గజేంద్రవరదదాస్ గార్లు మరియొక పక్షముగాను వ్రాసికొన్న 27-2-1945 తేదీ కవులుపత్రము.

(iv) నుచిలీపట్టణములోని, యీస్టరన్ డ్రగ్సు అండ్ సింతెటిక్సు ప్రొప్రయిటరు అ